నిరీక్షణ

కథానిక:

అక్కడా : ఇక్కడా

మానభంగం

ఎపియార్

ఈ కథ ఇరవయ్యో శతాబ్దానికి చెందినదే!

అయితే కథా కమవానికి చాలా కాలం క్రిందటనే కందుకూరి వీరేశలింగం లాంటి సంస్కర్తలు చాలా మంది జన్మించారు. కాలానికీ, మనుష్యులకీ ఎగురీతయింది. సంఘంలో మళ్ళు కడిగి, సంఘంలో స్త్రీకున్న స్థానాన్ని ప్రముఖపరచారు. సంఘంలో స్త్రీ అర్హస్థానాన్నధిష్ఠించి తన శక్తిసామర్థ్యాల్ని మరోమారు ఋజువుచేసుకుంది ఆ శతాబ్దంలోనే!

కథాకమవానికి చాలకాలం క్రిందటనే లెనిన్ లాంటి రాజకీయనేతలు ప్రజానేతలు జన్మించారు. కాలానికి ఎదురుతిరిగి పీడిత, తాడిత ప్రజానీకాన్ని గాఢనిద్రనుండిలేపి ప్రజావాణికి విజయవాణిగా రూపమిచ్చారు. ప్రజ స్వకీయ సామర్థ్యాన్ని గుర్తించి తన శక్తిని దళదళల చాటిందా శతాబ్దంలోనే!

ఐనా చూపు మందగించిన చీకటయ్య తనకు కులోచనాలు పట్టన్నాడు. తన కూతురు విజయకి పెళ్ళి చెయ్యాల్సిందే అన్నాడు—తాను చనిపోయేలోగా ఆమాడుముళ్లూ కడితేనే గాని తన ఆత్మకు శాంతి వుండదన్నారు. ఆ దేశమయాన అవతరించనున్న రాష్ట్రానికి రాజధానిని నిర్ణయించాలని పిచ్చిపాడులో ఒక పెద్దసమావేశం జరిగింది. ఆ సమావేశానికి అంధకారం అధ్యక్షత వహించాడు. భూతనాథం, కోతిరెడ్డి, బొచ్చన్న, కథభీరామయ్య లాంటి కొమ్ములు మొలిచినవాళ్లూ; విజయరెడ్డి, మధ్యపల్లి, లక్ష్మణయ్య లాంటి మొనగాళ్లూ హాజరయ్యారు.

అక్కడ చీకటయ్య నా కూతుర్ని డబ్బున్నవాడికీ జీవితంలో కనీసం అరవై యేళ్లయినా అనుభవంవున్నవాడికి ఇచ్చి పెళ్ళి చెయ్యాలని వుందని అన్నాడు. అన్ని విధాలా శ్రేష్ఠమైనవాడు మా పూళ్లోనే వున్నాడు. నేను చెప్పిన లక్షణాలన్నీ ఆ శంభయ్యకే వున్నాయి. అదీగాక అమ్మాయి పుట్టుతూండగానే 'ఏమే మామా' అంటూ నాగ్గరకు వచ్చాడు. నాకంటే పదిపదిహేనేళ్ళు పెద్దవాడైయ్యీ గూడ. అతనికంటే పదిపదిహేనేళ్లు చిన్నవాడినైనా "ఒరేయ్ అల్లుడా! అని నేనంటే ఆనందపడిపోయ్యేవాడు. అలాంటి శంభయ్యకే జాబిల్లనిస్తాను అని అన్నాడు చీకటయ్యగారు.

ఇక ఇక్కడి సమావేశంలో అధ్యక్షుడు అంధకారం అగ్రాసనం వదలి, లేచినిలబడి 'ఆనారోగ్యనగరం రాజధాని' అని అందరూ అనుకుంటే మంచిదన్నాడు. భూత నాథంలేచి "ఆనారోగ్య నగరం మనరాజధాని" అని తీర్మానం చదివాడు. చదివి "అయ్యా! మనకందరికీ వైద్య రోగాలు చాలా వున్నవి.

"ఈ రోగనివారణ జరగాలంటే మనం మరి ఎక్కువ రోగాలు వచ్చేందుకు అవకాశం వున్న ఆ నారోగ్య నగరంలో మనకి రాజధాని పెడితే సర్వరోగ నివారణకోసం మరింత కృషి జేసేందుకు వీలుకలుగుతుంది. అదీగాక మనం ఇదివరకే మన అరణ్య సంధిలో కోతిరెడ్డిగారికి ఒప్పడం అయివున్నాం. ఆ ఒప్పందాన్ని కాదనటం మనలాంటి నైతిక నిపుణులకీ, ధీరులకీ సిగ్గుచేటు" అన్నాడు. మనకు రోగాలంటే భయం లేదని నిరూపించ కలిగేందుకుగ్గాను దొరికిన యీసదవకాశాన్ని చేతులారా పోగొట్టుకోవటం ఉత్తమం కాదుమరి అనికూడా హెచ్చరించాడు భూతనాథం.

చీకటయ్యగారి పూళ్లో చలనం కలిగింది. "పదనవ లాడుతూన్న యింత చక్కటి పిల్ల కొంకు కోయటానికి నీకు చేతులెట్లా వచ్చినయ్యి చీకటయ్యా?" అని కనిపడ్డ వాళ్ళందరూ చీకటయ్యని చీవాట్లు పెళ్ళారు. విజయు కొండపండు లాంటిదని శంభయ్య కాకి ముక్కుకి ఆ దొండ పండుని కట్టవద్దనీ బ్రతిమాలాడారు. విజయు దాంపత్యం చిలుకా గోరువంకల్లా వుండేట్టు చూడమని చెప్పారు. చీకటయ్య సనేమిరా కాదన్నాడు. కావాల్నంటే భూదేవంత అరుగేసి, ఆకాశమంత పందిరేసి, విందురోజులు అన్ని వూళ్ళకీ అన్నంపెట్టి, రాండోళ్ళతోనూ, బాకాలతోనూ, మేజువాణీలతోనూ తన కూతురు పెళ్ళి బ్రహ్మాండంగా చేయిస్తానాన్నాడు. "నా కూతురంటే ప్రేమలేదే యింత డబ్బెందుకు ఖర్చు చేస్తాను, నేనేం పిచ్చివాడినా?" అని అడిగాడు కూడాను.

ఇక్కడి సమావేశంలో విజయరెడ్డి, మధ్యపల్లి, లక్ష్మణయ్యలు నెత్తీ, నోరూ కొట్టుకున్నారు. రాక్షపోకలకీ, సంస్కృతికీ, రాచకీయాలకీ నడిబొడ్డుగా వున్న ప్రదేశం వదలి రోగాలకి ఆటపట్టుగావున్న నగరాన్ని రాజధానిగా వరించటం తగదన్నారు. విజయరెడ్డి "ఆనారోగ్య నగరాన్ని రాజధానిగా మారిస్తేమాత్రం మంత్రులు సానిటరీ యిన స్పెక్టర్లుగా మారగలరా! ఆ నగరానికి మరి పదిమంది సానిటరీ యిన స్పెక్టర్లని పంపి రోగ నివారణ చేయుదుం. అంతేగాని అక్కడేమిటి! రాజధానేమిటి? అన్నాడు. విజయరెడ్డి మాటలు వింటే అంధకారానికి కోపం వచ్చింది. ఇది మాంచి గడ్డు సమస్య. కావాలంటే మరేడు రోజులు కూర్చుని మాట్లాడుకుందాం. అంతేగాని రాజధాని మాత్రం నగరం కాకతప్పదు."అన్నాడు అంధకారం. పైగా "అది నా కేమైనా సొంతవూరా. నేనింత పట్టు పట్టడమే చాలు అది రాజధానికి తగిన నగరమవేయకు!" అని భుజం మీదనుంచి జారేశాలువని కుడిచేత్తో తీసి ఒక్కసారి ఎడం భుజం మీదికి విసురుకున్నాడు అంధకారం.

"నీకు నీ కూతురంటే ప్రేమవుందో లేదో డేవుడిక్కూడా తెలియదు కాని శంభయ్యగారి దంభంమీద, డబ్బు మీదా మాత్రం నీకున్న ప్రేమని ఎవరూ శంకించరు." అన్నారు. చీకటయ్యతో వూళ్లోవాళ్లు.

"అది నీ సొంత వూరు కాకపోవచ్చు కాని నీవూ, భూతనాథమూ, కోతిరెడ్డి, బొచ్చన్న, పదవుల్ని చూచి ఎగిరెతున్నారన్నమాట మాత్రం ముమ్మాటికీ నిజం!" అన్నారు విజయరెడ్డిలాంటి మొనగాళ్లు.

"అయితే చీకటయ్యా! నువ్వు కూతురు మంచిరోసమే యీ పెళ్ళి చేస్తున్నానన్నావు గదా. కూతురితో ఆలోచించిన పాపాన పోయావా?" అన్నారు, వూళ్లోవాళ్లు.

"అయితే అంధకారంగారూ! మనం నిర్ణయించేది రాష్ట్రి రాజధానిగదా! మరి రాష్ట్రంలోని ప్రజలందరూ ఆనారోగ్య నగరం వద్దని హర్తాళ్ళు జేస్తున్నారు. ప్రకటనలూ, తంతులూ పంపిస్తున్నారు. మరి మీరు వాళ్ళ మాటలు వినపట్టంలేదా?" అని అడిగాడు విజయరెడ్డి.

"దానికేం తెలుసు. అది పొరి పిచ్చకయ్య!" అన్నాడు చీకటయ్య.

"వాళ్ళకేం తెలుసు? కాదంటే కాళ్ళకీ, చేతులకీ చేడీలు వేసి జొర్కల్లోకి తోస్తాం అని నిప్పులు తొక్కినట్లు గంతులేసాడు కోతిరెడ్డి.

అక్కడ ఐదు రోజుల పెళ్ళి హడావుడిగా జరిగింది. ఇక్కడ ఐదురోజుల సమావేశం జరిగింది. అక్కడ వూళ్ళోకుక్కలకి హడావుడిక్కూడైంది. ఇక్కడ కోతిరెడ్డి, బొచ్చన్నలు 'కుడి యడమల ఢాల్ కత్తులు మెరయగ, అన్నారు. అక్కడ ఐదు రోజుల్లో ఆఖరినాడు శంభయ్యనీ, విజయ శోభనంగదిలోకి నెట్టి గడి పైట గొళ్ళెం పెట్టారు. ఇక్కడ అంధకారంగారు "ఓటింగుకి పెడ్తాం!" అన్నాడు. ఇక చదవండి!

కడపటికథ

6 వ నెలలో రవ తేది రాత్రి 8 గం. 15 ని —

విజయరెడ్డి, మధ్యపల్లిలక్ష్మణయ్యలు కుర్చీలమీద మోపి కూర్చుని వున్నారు. కుతుల చినతల్లి అరచేతుల్తో పట్టుకొని ముందుకు వంగి కూర్చునివున్నారు. వాళ్ళ చొక్కాలు చెమటల్తో తడిసి, ఎండి, అట్టకట్టుకున్నాయి. వీపులమీద. వాళ్ళ కళ్ళు చుట్టూ నల్లని చక్రాలు...

విజయ చాపతీసుకుని నేలమీద పరచుకుని వత్తిగిలి పండుకుంది. శంభయ్య మంచంమీద లేచి కూర్చున్నట్లు చప్పుడయింది. వచ్చి చాపమీద చతికిలబడ్డట్టూ, చివరికి కాళ్ళు సాచి పండుకున్నట్లూ అలికిడయ్యింది. శంభయ్య శరీరం విజయని తాకటం లేదు. అయినా అతని వూపిరి ఆవిడ మెడమీద పడుతూనే వుంది. విజయకి నిద్ర రావటంలేదు. కాళ్ళూ, చేతులూ కొంకర్లు పోతూన్నట్లనిపించింది. వెన్ను లాగుతున్నట్లనిపించింది. వెల్లకిలా పడుకుంటే బావుండు ననుకుంది. వెల్లకిలా పడుకుంటే అతన్ని అంటుకుంటుందేమో! తాను నిద్రపోయినట్లు నటిస్తే అతను గూడా నిద్రపోతాడేమో. తాని చాప ఎందుకు పరచుకున్నట్లు? ఎందుకు పడుకున్నట్లు?

"అబ్బ! ఈటింగు తొందరగా ఐపోతే బావుండును," అన్నాడు మధ్యపల్లి. విజయరెడ్డి మొఖం కందగడ్డలాగుంది. "సోక్రటీసుకు విషం యిచ్చినా, ఏనుకీస్తుని శిలువ నేసినా టుంది. "ఎక్కడికి—"ఆని ఆర్థోక్తితో అగాడు విజయరెడ్డి."

"ఎప్పుడు తెల్లవారుతుందో!" అనుకున్నది. విజయ తన వీపుకేదో గరుగ్గా తగిలినట్లుంది. తాను నిద్రపోతోందనుకున్నారులావుందిశంభయ్య. కదలకూడదు, కదిత్తే మేలుకునే వుందనుకుంటాడు, మీద కాలు వేస్తున్నట్లున్నాడు. నెత్తురొచ్చేట్లు క్రింద పెదవికి కొరుక్కుంది విజయ.

"అంధకారం విగ్రహానికి పోలీసులు కాపలా కాస్తున్నారట" అన్నాడు మధ్యపల్లి "బ్రతికుండగానే!"అన్నాడు విజయరెడ్డి.

అతను చేయిగూడా వేస్తున్నట్లుంది. భుజాలమీదుగా జఘనం, దగ్గరకదకూ నిమురు తోందాచేయి. అతని వ్రేళ్లు ఆవిడకి చక్కలిగింతలు పెడుతున్నట్లు చంకల్ని తాకుతున్నాయి. "ఛ! ఏమీలేదు. నేను నిద్రపోతున్నా ఏమో: దోమలేమో! నేను నిద్రపోతూన్నా. కదలగూడదు. నేను నిద్రపోతూన్నా!" అనుకున్నది విజయ.

"ఇక్కడ మూగినవా శృంధరూ ప్రజాప్రతినిధులు కాదు!" అన్నాడు విజయరెడ్డి. నాకేమో అర్థంకావటంలేదు. మనం ప్రజాప్రతినిధులమైతే ప్రజల కోరికని ఎందుకు మన్నించం! అని ప్రశ్నవేశాడు. లాభంలేదు! కోతిరెడ్డి వలలో పడిపోయాడు అంధకారం. అందరూ పదవుల్ని చూచి ఎగిరతున్నారు. ఎగిరకాని నాళ్ళని 'జట్టు' పేరు చెప్పి కొరడాల్తో కొట్టుతున్నారు"అన్నాడు మధ్యపల్లి. "ఇది ప్రజాస్వామ్యంకాదు. హస్తస్వామ్యం!" అన్నాడు లక్ష్మణయ్య. విజయరెడ్డి మెహం కొయ్యబారింది. విజయరెడ్డి పెదవులు ముడుచుకొని మందహాసం చేశాయి.

"నిద్ర పోయానా!?" అని అడిగింది శంభయ్య స్వరం. విజయమాట్లాడలేదు. తన శరీరాన్నెవరో చెరుకుగడని వంచినట్లు వంచుతూన్నట్లనిపించింది విజయకి. తాను ఏడవగూడదు! కేకపెయ్యగూడదు! వెల్లకిలా తిరిగి "నేనేమో నిద్రపోవటంలా. ఏం? ఎందుకు?" అని కసురుకొంది విజయ. "అబ్బ! నువ్వంటే నాకెంత యిష్టమనుకున్నావ్!" అన్నాడు శంభయ్య.

ఇంతవరకూ కళ్ళజోడు వెనక కళ్లు మూసుకున్న అంధకారం, తలెత్తకుండానే కళ్ళుతెరచి చేతులు నలుపుకుంటూ "ఈ నిర్ణయం ప్రజాస్వామ్య ప్రకారం జరుగుతుంది. చేతులెత్తండి!" అన్నాడు. రాష్ట్రమంతటా ప్రజ వల్లకాడులోలా వూపిరి బిగబట్టి కూర్చుంది.

శంభయ్య విజయనినలిపేస్తున్నాడు. విజయ సుడిగుండంలోపడ్డ చేపలా కొట్టుకుంటోంది. శరీరమంతటా చెమటలు కమ్ముకొస్తున్నవి "పదులు నన్నొదిలిపెట్టు ఊక్కబోస్తోంది. చిరాగ్గా వుంది. పొదులు పదలిపెట్టు నన్నొదిలిపెట్టు" అన్నది విజయ. శరీరమంతటా చీమలూ, జెర్రులూ ప్రాకుతూన్నట్లుంది. భుజాల్ని బంతుల్లా పట్టుకుని ఏండి వేస్తూన్నట్లుంది.

గంట మోగింది. రాష్ట్రంలో శతాబ్దాలతరబడి, అపూర్వ సాహిత్య సృష్టిని గావించుకున్న చైనా, మారుతున్న సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులతోబాటు వినూత్న సారస్వతాభివృద్ధిని పొందుతున్నది. కావ్య వస్తు, రీతులలో వైవిధ్యం, పాత్రీకరణ పద్ధతులలో నూతనత్వము, ఆధునిక చైనా సాహిత్యంలో పొడచూపినవి. నేడు సామ్యవాద వాస్తవిక రచనా ప్రక్రియలతో సాహిత్య సృష్టి జరుగుతున్నది. అట్టి సామ్యవాద వాస్తవిక సాహిత్య పూర్వరంగ వివరణమే కాక సమకాలిక సాహిత్య సమాలోచనము, భవిష్యత్ సందర్శనము, ఇంచు సూచితము. వ్యాసకర్త, ప్రతిభగల విమర్శకుడు; ప్రభుత్వ సాంస్కృతిక సంబంధాల శాఖకు ఉపమంత్రి.

చైనాసాహిత్య క్రమవికాస పరిణామాభివృద్ధికి

సామ్యవాద వాస్తవికతయే సరియైనమార్గం

ప్రపంచ అభ్యుదయ సాహిత్యంలో నేడు సామ్యవాద వాస్తవికత ప్రధానంగా గోచరిస్తున్నది. చైనా ప్రజల సాహిత్యం కూడా, ఈ పంథాలోనే పురోగమిస్తున్నది. ప్రపంచ కార్మికవర్గ సామ్యవాద విప్లవంలో, చైనా నూతన ప్రజాస్వామ్య విప్లవమెలో ప్రధాన భాగమో, అదేవిధంగా ప్రపంచ సామ్యవాద వాస్తవికతకు, చైనా ప్రజాసాహిత్య మలాగే, ఒక ప్రధాన అంగం.

నూత్న సాంస్కృతికోద్యమాన్ని గురించి ప్రస్తావిస్తూ, మావ్ నుడివిన వాక్యాలు మననం చేసుకోతగ్గవి. "మే 4వ దినఉద్యమం, ప్రపంచవిప్లవఆవ్వేవ ఫలితంగా వుద్భవించింది" రష్యాలో జరిగిన అక్టోబరు విప్లవం, చైనా ప్రజలకంత ప్రాధాన్యత కలదో మావ్ యిలా చెబుతున్నాడు. "రష్యన్‌ల వలన, చైనా ప్రజలకు మార్క్సిజంతో పరిచయమేర్పడింది. అక్టోబరు విప్లవానికి పూర్వం చైనా ప్రజలకు స్టాలిన్, లెనిన్‌ల పేరులే కాదు, మార్క్స్,ఏంగెల్సులను గురించి కూడా తెలియదు. అక్టోబరు విప్లవ, మనకు మార్క్సిజ- లెనినిజాలను ప్రసాదించింది. తమకు సంబంధించిన సమస్యా పరిష్కృతికి, దేశ భవిష్యత్ సుందరతరమగుటకు కావలసిన ఆలోచన శక్తికి బలము ప్రపంచ కార్మికవర్గ విప్లవ దృక్పథాన్ని అక్టోబరు విప్లవం ప్రపంచానికి, విజ్ఞానవంతులవుతున్న చైనీయులకు, కలిగించింది. రష్యన్‌లు అవలంబించిన మార్గాన్ని అనుసరించండి - ఇదీ సారాంశం."

ఆధునిక చైనా ప్రజా సాహిత్యం

"రష్యన్‌లు అవలంబిస్తున్న మార్గాన్ననుసరించండి" అనేది, రాజకీయాలకే కాక సాహిత్యానికి కూడా అనువర్తిస్తుంది.

అక్టోబరు విప్లవ ప్రభావం, సోవియట్ యూనియన్ సహకారం, లేనిదే, చైనా ప్రజల విప్లవం సుసాధ్యమయి వుండేదికాదు. అదే విధంగా రష్యన్ సాహిత్య ప్రభావం చైనా సాహిత్యాని కెంతో దోహదంచేసింది.

ఆధునిక చైనా ప్రజా సాహిత్యం, చైనా ప్రజల జీవితమనే సూక్షేత్రం నుంచి ఉద్భవించింది. ప్రాచీనసాహిత్య ఉత్తమ సంప్రదాయాలను, పోకడలను రీతులను, వస్తు సౌందర్యాన్ని, ఆధునిక సాహిత్యం తనలో యిముడ్చుకుంది. ఎంతో నైపుణ్యం సంవిధాన తలతో, శతాబ్దాలతరబడి వస్తున్న ప్రాచీన సాహిత్య సంప్రదాయాలను పుణికి పుచ్చుకుంది. సాహిత్యంలోను, కళలలోను, పాశ్చాత్య బూర్జువా సారస్వతాన్ని గ్రుడ్డిగా పూజించచడమనేదాన్ని, మేము వ్యతిరేకించాము; వ్యతిరేకిస్తాము; వ్యతిరేకిస్తూనే వుంటాము. చైనా సాహిత్యాని కొక ప్రత్యేక, విశిష్టశైలివుంది; అయితే ఈ శైలి దేనితోనూ అంటీ అంటనట్లుగా, గాంధర్వత్వంతో, ప్రస్ఫుటంగా సాహిత్యాన్ని సృష్టించి పరిశీలింపబడి అవిష్కరింపబడుతున్నదా అనేదే ప్రధానప్రశ్న. ఉదాహరణకు వెంగ్ లింగ్,కులీల సాహిత్యాన్ని పరిశీలిద్దాము. వారు రచించిన కావ్యాలలో రైతుల పోరాటాలు, అభివర్ణింపబడ్డాయి. అయితే ఈ పోరాటాలు సాధారణ స్థూలదృష్టితో కాక, అసాధారణ సూక్ష్మ దృష్టితో పరిశీలింపబడి కార్మికవర్గ సామ్యవాద దృష్ట్యా చిత్రింపబడ్డాయి. కనుకనే అవి ఉత్తమ సాహితీఖండాలు. కార్మికవర్గ దృష్ట్యా రైతుల భవిష్యత్తును సందర్శిస్తూ ఈ గ్రంథ కర్తలు రైతుల పోరాటాలను వారి ఆదర్శాలను చక్కగా చిత్రించారు. రైతుల విప్లవదీక్షను, పటిమను, అభివర్ణిస్తూనే, వారిలో శతాబ్దాల తరబడి జీర్ణించుకుని పోయి వున్న ఛాందసత్వాన్ని విమర్శనాత్మక దృష్టితో పరిశీలించారు.

సామ్యవాద వాస్తవికతా ప్రాతిపదికలు

మా దేశంలో భారీ ఎత్తున ఆర్థిక పునర్నిర్మాణం జరుగుతున్నది. ఇది ఎంతో చారిత్రాత్మక దశ. మా రాజకీయాలలోను, ఆర్థిక వ్యవహారాలలోను సంస్కృతిలోనుగల, సామ్యవాద శక్తుల ప్రాభవసంవృద్ధి చెందుతూ, పుంటుందనడానికి సందేహమేమీలేదు. పారిశ్రామిక ఉత్పత్తిలో, నాయకత్వం వహిస్తున్న కార్మికవర్గ ఆవిర్భావంతో పాటు, దానిని సామ్యవాద చైతన్యం, సృజనాత్మక శక్తితోబాటు అభివృద్ధి కాగలదు. గ్రామ సీమలలో మెల్లమెల్లగా రైతులు, వ్యావసాయిక ఉత్పత్తి సహకార సంఘాలను స్థాపించే మార్గంలో పురోగమించగలరు. విద్యార్థులు, మేధావులు మార్క్సిస్టు పద్ధతితో విద్యనభ్యసిస్తున్నారు. ఇవన్నీ సామ్యవాద సాహిత్యసృష్టికి విశాల ప్రాతిపదికలు.

సామ్యవాద దేశంగా అవతరిల్లుటకు సమాజంగా చైనా పురోభివృద్ధిలో ఒకానొక్క దశను దాటవలసి వుంటుంది. జాతీయ ఆర్థిక రంగానికి, సామ్యవాద శక్తులే నాయకత్వం వహిస్తున్నా, నేడు చైనా చిన్న చిన్న ఉత్పత్తిదారులతో కూడుకునివుంది. ఈ విషయం సాహిత్యంలో ప్రతిబింబం బడింది. బూర్జువా పెటీ బూర్జువా ప్రభావం, ఆదర్శాల పలుకుబడి సాహిత్యంలో కనిపించింది; వీటికీ సామ్యవాద వాస్తవికతకూ సంఘర్షణ చిత్రితమైంది.

చైనాలో సామ్యవాద వాస్తవికతా దృక్పథంతో సాగించే రచనలలో పరిపూర్ణత కలదని యిప్పుడప్పుడే మనం చెప్పుకొనలేము. ఇంకా అది అభివృద్ధి పొందే దశలో వున్నాయి. సామ్యవాద వాస్తవిక రచనలు, ఉత్తమ కళా మూర్తులు కాకపోవడానికి హేతువు, వాటిని రచించే రచయితలకు చక్కని మార్క్సిస్టు - లెనినిస్టు పరిజ్ఞానంలేక పోవడమే కాదు; కళా సంవిధానంలో రచనలో, పరిపక్వత సిద్ధించలేదు. జీవితలోతులనుండి సరిగ్గా వారు దృశ్యాలను అనుభవాలను మనం చేసుకోవడం లేదు. ఈ లోపాలను పరిపూర్తి చేసుకొనవలెనంటే సామ్యవాద వాస్తవికతతో నిండివున్న సోవియట్ సాహిత్య అధ్యయనమే శరణ్యం.

సామ్యవాద వాస్తవికతకు ప్రధాన సూత్రం

అయితే సామ్యవాద వాస్తవికత నుండి మనం నేర్చుకోవలసినదేమిటి? సృజనాత్మక శక్తిని ఏయే పద్ధతులలో వినియోగించాలి?

వాస్తవికతను, దానిక్రమ విస్లవ వికాసంలో,పరిశీలించినా, చిత్తశుద్ధితో, సత్యసమ్మతంగా, చిత్రీకరించడమే సామ్యవాద వాస్తవికత కోరుతుంది.

శతాబ్దాలతరబడి, అపూర్వ సాహిత్య సృష్టిని గావించుకున్న చైనా, మారుతున్న సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులతోబాటు వినూత్న సారస్వతాభివృద్ధిని పొందుతున్నది. కావ్య వస్తు, రీతులలో వైవిధ్యం, పాత్రీకరణ పద్ధతులలో నూతనత్వము, ఆధునిక చైనా సాహిత్యంలో పొడచూపినవి. నేడు సామ్యవాద వాస్తవిక రచనా ప్రక్రియలతో సాహిత్య సృష్టి జరుగుతున్నది. అట్టి సామ్యవాద వాస్తవిక సాహిత్య పూర్వరంగ వివరణమే కాక సమకాలిక సాహిత్య సమాలోచనము, భవిష్యత్ సందర్శనము, ఇంచు సూచితము. వ్యాసకర్త, ప్రతిభగల విమర్శకుడు; ప్రభుత్వ సాంస్కృతిక సంబంధాల శాఖకు ఉపమంత్రి.

చౌయాంగ్

1932 లో లు హ్యూసన్ అనే సాహితీపరుడు ఈ విషయంపై ఒక వ్యాసం వ్రాశాడు: "రష్యన్ సాహిత్యము మాకు నెచ్చెలి. కారణం ఆ సాహిత్యంలో, అణగద్రొక్కబడిన పీడితుల ఆత్మలు కనిపిస్తాయి. వారి స్వాతంత్ర్య పోరాటాల చరిత్ర గోచరిస్తుంది. ఈ సాహిత్యంవలన ఒకటి వ్యక్తమయింది. ప్రపంచంలో పీడకులు పీడితులు అనే ద్వివిధమైన మానవులున్నారనే సత్యం తెలియవచ్చింది. ఆదే మాకు రష్యన్ సాహిత్యమిచ్చిన సందేశం."

దీన్ని గురించి ఇక పూర్వ పక్షమంటూ ఏమీలేదు; వర్గాలు, వాటి జననం, సంఘర్షణ, పీడిత వర్గాలు అనుసరించదగు మార్గాలు; యివన్నీ రష్యన్ సాహిత్యంలో ప్రస్ఫుటంగా ప్రతిబింబించాయి. నూతన జీవితంకోసం చైనాలోజరుగుతున్న సంఘర్షణాసాహిత్యము, ఎంతో సహకారిమాత్రమే గాక చైనా సాహిత్యం విప్లవ వాస్తవికతను అనుసరించేటందుకు ఎంతో దోహదపడినవి. రష్యన్ సాహిత్య ప్రభావం, చైనా సారస్వతంపై ఏ విధంగా ప్రతిచలనం కలిగించినదనే విషయాన్ని గమనించడానికి, లుహ్యూసన్ రచించిన కావ్యాల నొకసారి వీక్షిస్తేచాలును. అతని కావ్యాలే కాక, అనువాదాలుకూడ విశిష్టమైనవి; గోగోల్ "డెడ్ సోల్స్" ఫెడయేవ్ "ది సైక్ టీన్" అనే గ్రంథాలను హ్యూసన్ చక్కగా చైనా భాషకు పరివర్తింప చేశాడు.

సామ్యవాద వాస్తవికత

ప్రస్తుతం చైనా సాహిత్య మంతా మొత్తంపై పూర్తిగ సామ్యవాద వాస్తవికతో పరిపోషిత మవుతున్నదని చెప్పలేము. సామ్యవాద వాస్తవికతా సృజనాత్మక పద్ధతుల ప్రకారం, అది సామ్యవాద విధానంతోను, ప్రజాస్వామిక పద్ధతులతోను తీర్చి దిద్దబడుతున్నది. "నూత్న ప్రజాస్వామిక" మనే గ్రంథములో మావ్, స్పష్టంగా ఇలాపేర్కొన్నాడు: "నూత్న ప్రజాస్వామిక రాజకీయ, ఆర్థిక,సాంస్కృతికరంగాలు కార్మికవర్గ నాయకత్వాన నిర్వహింపబడుతున్నవి కనుక, అవి అన్నీ సామ్యవాద శక్తులతో కూడుకుని వున్నాయి; యిది సాధారణ పరిస్థితికాదు; నిశ్చయించే, నిర్ణాయక శక్తి. మనరాజకీయాలలోను, ఆర్థిక వ్యవహారాలలోను, సామ్యవాద శక్తులు వుండి వున్నట్లయితే, వాటిప్రతిబింబమైన మనజాతీయ సంస్కృతిలో సామ్యవాద ధోరణులు, పోకడలు స్పష్టంగా గోచరించగలవు."

ఒక కావ్యము, సామ్యవాద వాస్తవికతలో, పరిపోషింపబడుతున్నదా, లేదా అనే ప్రశ్నకు సమాధానమేది? ఆ కావ్యంలో చిత్రించిన వస్తువు జనత్తు ప్రతిబింబిస్తున్నదా అనేదొకటి ప్రధానం; ప్రతిబింబితమైన వాతావరణం, పరిపోషింపబడుతున్న కావ్య వస్తువు, మార్క్సిస్టు దృష్టితో పరిశీలింపబడి వివేచింపబడి అవిష్కరింపబడుతున్నదా అనేదే ప్రధానప్రశ్న. ఉదాహరణకు వెంగ్ లింగ్,కులీల సాహిత్యాన్ని పరిశీలిద్దాము. వారు రచించిన కావ్యాలలో రైతుల పోరాటాలు, అభివర్ణింపబడ్డాయి. అయితే ఈ పోరాటాలు సాధారణ స్థూలదృష్టితో కాక, అసాధారణ సూక్ష్మ దృష్టితో పరిశీలింపబడి కార్మికవర్గ సామ్యవాద దృష్ట్యా చిత్రింపబడ్డాయి. కనుకనే అవి ఉత్తమ సాహితీఖండాలు. కార్మికవర్గ దృష్ట్యా రైతుల భవిష్యత్తును సందర్శిస్తూ ఈ గ్రంథ కర్తలు రైతుల పోరాటాలను వారి ఆదర్శాలను చక్కగా చిత్రించారు. రైతుల విప్లవదీక్షను, పటిమను, అభివర్ణిస్తూనే, వారిలో శతాబ్దాల తరబడి జీర్ణించుకుని పోయి వున్న ఛాందసత్వాన్ని విమర్శనాత్మక దృష్టితో పరిశీలించారు.

సామ్యవాద వాస్తవికతా ప్రాతిపదికలు

మా దేశంలో భారీ ఎత్తున ఆర్థిక పునర్నిర్మాణం జరుగుతున్నది. ఇది ఎంతో చారిత్రాత్మక దశ. మా రాజకీయాలలోను, ఆర్థిక వ్యవహారాలలోను సంస్కృతిలోనుగల, సామ్యవాద శక్తుల ప్రాభవసంవృద్ధి చెందుతూ, పుంటుందనడానికి సందేహమేమీలేదు. పారిశ్రామిక ఉత్పత్తిలో, నాయకత్వం వహిస్తున్న కార్మికవర్గ ఆవిర్భావంతో పాటు, దానిని సామ్యవాద చైతన్యం, సృజనాత్మక శక్తితోబాటు అభివృద్ధి కాగలదు. గ్రామ సీమలలో మెల్లమెల్లగా రైతులు, వ్యావసాయిక ఉత్పత్తి సహకార సంఘాలను స్థాపించే మార్గంలో పురోగమించగలరు. విద్యార్థులు, మేధావులు మార్క్సిస్టు పద్ధతితో విద్యనభ్యసిస్తున్నారు. ఇవన్నీ సామ్యవాద సాహిత్యసృష్టికి విశాల ప్రాతిపదికలు.

సామ్యవాద దేశంగా అవతరిల్లుటకు సమాజంగా చైనా పురోభివృద్ధిలో ఒకానొక్క దశను దాటవలసి వుంటుంది. జాతీయ ఆర్థిక రంగానికి, సామ్యవాద శక్తులే నాయకత్వం వహిస్తున్నా, నేడు చైనా చిన్న చిన్న ఉత్పత్తిదారులతో కూడుకునివుంది. ఈ విషయం సాహిత్యంలో ప్రతిబింబం బడింది. బూర్జువా పెటీ బూర్జువా ప్రభావం, ఆదర్శాల పలుకుబడి సాహిత్యంలో కనిపించింది; వీటికీ సామ్యవాద వాస్తవికతకూ సంఘర్షణ చిత్రితమైంది.

చైనాలో సామ్యవాద వాస్తవికతా దృక్పథంతో సాగించే రచనలలో పరిపూర్ణత కలదని యిప్పుడప్పుడే మనం చెప్పుకొనలేము. ఇంకా అది అభివృద్ధి పొందే దశలో వున్నాయి. సామ్యవాద వాస్తవిక రచనలు, ఉత్తమ కళా మూర్తులు కాకపోవడానికి హేతువు, వాటిని రచించే రచయితలకు చక్కని మార్క్సిస్టు - లెనినిస్టు పరిజ్ఞానంలేక పోవడమే కాదు; కళా సంవిధానంలో రచనలో, పరిపక్వత సిద్ధించలేదు. జీవిత లోతులనుండి సరిగ్గా వారు దృశ్యాలను అనుభవాలను మనం చేసుకోవడం లేదు. ఈ లోపాలను పరిపూర్తి చేసుకొనవలెనంటే సామ్యవాద వాస్తవికతతో నిండివున్న సోవియట్ సాహిత్య అధ్యయనమే శరణ్యం.

సామ్యవాద వాస్తవికతకు ప్రధాన సూత్రం

అయితే సామ్యవాద వాస్తవికత నుండి మనం నేర్చుకోవలసినదేమిటి? సృజనాత్మక శక్తిని ఏయే పద్ధతులలో వినియోగించాలి?

వాస్తవికతను, దానిక్రమ విస్లవ వికాసంలో,పరిశీలించినా, చిత్తశుద్ధితో, సత్యసమ్మతంగా, చిత్రీకరించడమే సామ్యవాద వాస్తవికత కోరుతుంది.

నాలుగు మూలలా నలుగురు కూడినచోటల్లా రాజధానిదే ప్రసక్తి. రేడియోలున్న ప్రతి ఇళ్లిళ్లోట్టు దగ్గరా పదుల కొద్దీ జనం గుమిగూడారు. బజారుల్లో లేచిన దుమ్ము మొహంమీద కొడుతూన్నా - చేతుల్తోనో పంచెల్తోనో మొహాలు కప్పుకుంటే బావుంటుందన్న ఆలోచనగూడా తోచలేదా జనానికి. ఏమీ మాట్లాడని రేడియోల వంక రెప్పవెయ్యకుండా చూస్తున్నారు. చెవులు రిక్కించుకుని నిలుచున్నారు. పిచ్చిపాడులో లెక్క ప్రారంభం అయ్యింది. ఒకటి, రెండు, మూడు... అంధకారం దగ్గాడు. ఒకవైపున 58; మరోవైపున 79. 79 వెనక తలుపులు తెరచివున్నాయి. విజయరెడ్డి లక్ష్మణయ్య వంక చూచాడు. లక్ష్మణయ్య మధ్యపల్లి వైపుకి మెడత్రిప్పాడు. అంధకారం మరోమారు దగ్గాడు. "అవతరించనున్న రాష్ట్రానికి ఆనారోగ్య నగరం రాజధాని అని అధిక సంఖ్యాకులు అంగీకరించారు." పిచ్చిపాడు మధ్యనుండి లేచిన యీ మాటలు నేనవి కాలంలో మిట్టమధ్యాహ్నాన గాలిలేనప్పుడు తగులడుతూన్న గడ్డివామిను చి బయల్దేరిన పొగలా మెలికలు తిరిగి, నిటారుగా లేచి, నిలబడి పోయినయి. బజారుల్లోనూ, యిళ్ళల్లోనూ రేడియోల ముందు నిలబడ్డ జనం, బయట రోడ